అయితే నన్ను సాక్షిగా చేయవద్దు, ఎందుకంటే నేను అన్యాయానికి సాక్ష్యమివ్వను

నుమాన్ బిన్ బషీర్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖన: తన తల్లి బింతె రవాహా తన తండ్రిని తన సంపదలో కొంత భాగాన్ని అతని కొడుకుకు బహుమతిగా ఇవ్వమని అడిగింది. అతను ఒక సంవత్సరం పాటు సంకోచించాడు, కానీ ఆ తరువాత అతను నిర్ణయించుకున్నాడు. దానికి ఆమె ఇలా అంది: "నీవు నా కొడుకుకు ఇచ్చిన దానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సాక్షిగా ఉంచే వరకు నేను సంతృప్తి చెందను. అపుడు, నా తండ్రి నా చేయి పట్టుకున్నాడు, ఆ సమయంలో నేను చిన్నవాడిని, మరియు అతను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు తీసుకుని వెళ్ళి, ఇలా పలికినాడు: "ఓ రసూలుల్లాహ్! ఇతని తల్లి బింత్ రవాహా, నేను తన కొడుకుకు బహుమతిగా ఇచ్చిన దానికి మీరు సాక్ష్యంగా ఉండాలని కోరుకుంటున్నది." దానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఓ బషీర్! నీకు ఇతనే కాకుండా ఇంకా వేరే పిల్లలు కూడా ఉన్నారా?" దానికి అతను "అవును" అని అనగా, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో ఇలా అన్నారు: "నీవు వారందరికీ ఇదే
బహుమతి ఇచ్చావా?" అతను "లేదు" అని సమాధానమిచ్చినాడు. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "అయితే నన్ను సాక్షిగా చేయవద్దు, ఎందుకంటే నేను అన్యాయానికి సాక్ష్యమివ్వను." మరియు ముస్లిం హదీథు గ్రంథంలో నమోదు చేయబడిన పదాలలో ఇలా ఉన్నది: "అప్పుడు నన్ను కాదు, మరొకరిని దానికి సాక్షిగా ఉంచు." [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ, ముస్లిం నమోదు చేసినారు, వేర్వేరు పదాలతో]

నుమాన్ బిన్ బషీర్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: నుమాన్ తల్లి, అమ్రహ్ బింట్ రావాహా (రదియల్లాహు అన్హా), తన భర్త బషీర్ను (నుమాన్ తండ్రిని) ఇలా అడిగింది: "నా కొడుకు నుమాన్కు మీ ఆస్తిలోంచి ఒక భాగాన్ని బహుమతిగా ఇవ్వండి". దానికి బషీర్ మొదట అంగీకరించలేదు, దాన్ని ఒక సంవత్సరం పాటు ఆలస్యం చేశారు. తర్వాత, తన భార్య అభ్యర్థనను గౌరవించి, తన కుమారుడు నుమాన్కు ఆ బహుమతిని ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అపుడు ఆమె అతనితో ఇలా అన్నది: 'మీరు నా కొడుకు నుమాన్కు ఇచ్చిన బహుమతికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సాక్షిగా చేయకపోతే నాకు సంతృప్తి ఉండదు.' అప్పుడు నా తండ్రి (బషీర్) నా చేతిని పట్టుకుని, అపుడు నేను చిన్న వయసులో ఉన్నాను, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకెళ్ళి, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా పలికినారు: "ఓ రసూలుల్లాహ్! ఇతని తల్లి అమ్రహ్ బింతె రవాహ రదియల్లాహు అన్హా తన కొడుకు కోసం నేను ఇచ్చిన బహుమతికి మీరు సాక్ష్యంగా ఉండాలని కోరుకుంటుంది." అది విని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఓ బషీర్! నీకు ఇతనే కాకుండా ఇంకా ఇతర పిల్లలు కూడా ఉన్నారా?" అతడు "అవును" అన్నాడు. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు, "నీవు నీ ఇతర పిల్లలందరికీ కూడా ఇదే బహుమతి ఇచ్చావా?" అతడు "లేదు" అన్నాడు, అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బషీర్ తో ఇలా అన్నారు: "అయితే నన్ను దీనికి సాక్షిగా చేయవద్దు, ఎందుకంటే నేను అన్యాయానికి (అన్యాయమైన పనికి) సాక్ష్యం ఇవ్వను." మరియు ముస్లింలో నమోదు చేయబడిన మరొక రివాయత్లో: "అయితే నన్ను సాక్షిగా చేయవద్దు, ఇంకెవ్వరినైనా సాక్షిగా చేసుకో." అని ఉంది.

